# GOVERNMENT DEGREE COLLEGE CHODAVARAM

# NEWSLETTER

## New year celebrations 01-01-2025






The students come together to welcome the new year with open hearts and joyful spirits on the 1st of January, 2025. They bid adieu to the old year, 2024, by cherishing the memories, lessons, and experiences it brought them while embracing the fresh beginnings that the new year promises. The girls participated in creating beautiful Rangolis on the theme of New Year. Their artwork brings the true spirit of festivity alive and adds to the warmth and joy of the occasion.

## National Women Teachers day celebrations 03-01-2025

**The Government Degree College celebrated National Women Teachers' Day on January 3, 2025. The main motto of organizing this event was to raise awareness among students about the legacy of Savitribai Phule, a trailblazer in women's education in India. Celebrating National Women Teachers' Day aims to create a more inclusive and equitable education system where women teachers are valued and empowered. It also inspires young women to pursue careers in education and encourages them to consider teaching as a fulfilling and impactful profession.**



డిగ్రీ కళాశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

(చోడవరం-ఈరోజు, జనవరి 03)

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం యూనిట్స్ వుమన్ ఎంపవర్ కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఉమెన్ ఎంపవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడాలని ప్రకటించారని వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి తెలియజేశారు.సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని మెలగాలని ఉద్బోధించారు. డాక్టర్ మంగమ్మ మాట్లాడుతూ ప్రతి స్త్రీ చదువుకున్న యెడల వారి జీవితాన్ని దేశాన్ని బాగుపరచడానికి అవకాశం కలుగుతుందన్నారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎన్నో అవమానాలను అడ్డంకులను ఎదుర్కొనే సమాజ సేవ కొరకు వారి జీవితాన్ని అంగీతం చేశారని తెలియజేశారు. డాక్టర్ సూర్యవతి మాట్లాడుతూ సావిత్రిబాయి విద్యని బోధించడానికి వచ్చేటప్పుడు బురద చల్లారని ,ఆ బురదతోనే బాలికల యొక్క వారి జీవితాన్ని తీర్చిదిద్దాలని తెలియజేశారు. డాక్టర్ పిచ్చమ్మ మాట్లాడుతూ చదువు పొందిన స్త్రీ ఇంటిని చక్కదిద్దగలరని తెలియజేశారు.ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్, ఎస్ఎం రఫీద్దీన్, డాక్టర్ మల్లి బాబు,డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, జి వెంకటేష్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## Outstanding performance by a student in Wrestling

### 03-01-2025

**Sunkara Gayathri**, who is studying in II B.Sc. (Hons) Computer Science, won a gold medal in the Junior category at the 1st AP State Beach Grappling Wrestling Championship 2024-25, held in Vijayawada on December 29-30, 2024.






**జాతీయ మహిళల రెజ్లింగ్ పోటీలలో గాయత్రి విజయకేతనం**

చోడవరం, జయజయహే : ఇటీవల విజయవాడలో జరిగిన జాతీయ మహిళల రెజ్లింగ్ పోటీల్లో చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ కంప్యూటర్ చదువుతున్న గాయత్రి అత్యధిక ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఇతర అధ్యాయక బృందం ఆమెను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో గాయత్రికి ఇది రెండో బహుమతి అని కొనియాడారు. విద్యతో పాటు ఎన్సిసి లో కూడా చురుకుగా పాల్గొంటోందని అభినందించారు. భవిష్యత్తులో ఈమెకు కళాశాల యాజమాన్యం నుండి వెన్నుదన్నుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పిడి మూర్తి మరింత శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, డాక్టర్ రక్త భారతి, పిచ్చమ్మ వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్,డాక్టర్ మల్లి బాబు డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సూర్యవతి ,డాక్టర్ జ్యోతి డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, జి వెంకటేష్, రామలక్ష్మి, సరస్వతి కోమల,పిడి మూర్తి, తాతారావు, శ్రీనివాసరావు, రాజేష్ తదితర అధ్యాపక బృందం కూడా ఆమెను అభినందించారు.

## Sankranti Sambaralu

### 10-01-2025




The college conducted Sankranthi Sambaralu on January 10, 2025, as part of the Telugu traditional festival. All faculty members and students wore traditional attire, adding elegance to the event. In the evening, everyone participated in the bonfire, and the girls danced around it. Many students took part in the Rangoli competition.



**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు**

చోడవరం, జనవరి 10, ఆంధ్ర పవర్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి సెలవులు ఆఖరి రోజు సందర్భంగా అధ్యాపకులు అందరూ సంప్రదాయ వస్త్రధారణ ధరించి సంక్రాంతి కార్యక్రమాలకు హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణ ధరించి సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గుల పోటీ, విద్యార్థినీ విద్యార్థులకు సాంప్రదాయ వస్త్రధారణ పోటీ, విద్యార్థులందరూ స్లైట్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయంగా పాలు పొంగించి, సంక్రాంతి మంటలను ప్రారంభించారు. ముగ్గుల పోటీలు వస్త్రధారణ పోటీలు స్లై పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యవతి,ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, డాక్టర్ రత్న భారతి, పిచ్చమ్మ, వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్,ఎస్ ఎం రఫీఉద్దీన్, డాక్టర్ మల్లి బాబు, నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సూర్యవతి ,డాక్టర్ జ్యోతి డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, జి వెంకటేష్, ఆఫీస్ సూపర్నెంట్ శ్రీనివాస రావు, రామలక్ష్మి, సరస్వతి, కోమల, పిడి మూర్తి, తాతారావు, శ్రీనివాసరావు ,రాజేష్ మొదలకు అధ్యాపక బృందం పాల్గొన్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాల
చోడవరం-531036
GOVERNMENT DEGREE COLLEGE CHODAVARAM


Galaxy S23








## Subhash Chandra Bose Jayanti

**23-01-2025**

All the NSS units of the college observed the birth anniversary of Subhas Chandra Bose on January 23, 2025. On this occasion, students drew inspiration from his unwavering determination and courage. His life stands as a testament to resilience, sacrifice, struggles, and the relentless pursuit of freedom.





**చోడవరంలో చంద్రబోస్ జయంతి**


చోడవరం రూరల్, (ఆంధ్రప్రభ ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డిమాల్యాద్రి, రత్నభారతి, పిచ్చమ్మ, అప్పలనాయుడు సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

24/01/2025 | Visakhapatnam | Page : 11

## Celebration of National Girl Child Day

**24-01-2025**

**National Girl Child Day was celebrated by the NSS units on January 24, 2025. It is observed every year to raise awareness about the rights, education, health, and empowerment of girls. The theme for 2025 was "Empowering Girls for a Bright Future".**



**బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి**

**-మహిళా చదువు దేశానికి వెలుగు**

చోడవరం, జయజయహే : మహిళలు చదువు ఇంటికే కాకుండా దేశానికి వెలుగని, అలాంటి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శుక్రవారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లో జాతీయ సేవా పథకము, ఉమెన్ ఎంపవర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ చదువుకుంటే ఇంటికి వెలుగు దేశానికి వెలుగు తెచ్చుతుందని బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థానాన్ని పొందడానికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం కలిగిస్తుందని దాని సద్వినియోగం చేసుకొని ఉన్న స్థానానికి ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ఉమెన్ అండ్ పవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి ,డాక్టర్ సూర్యవతి బి.పిచ్చమ్మ తదితరులు మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో సాధించిన కార్యక్రమాలను వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, డాక్టర్ రత్న భారతి పిచ్చమ్మ వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్, ఎస్ ఎం రఫీద్దీన్, డాక్టర్ మల్లి బాబు, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సూర్యవతి ,డాక్టర్ జ్యోతి డాక్టర్ లక్ష్మీ మంగమ్మ జి వెంకటేష్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు , రామలక్ష్మి, సరస్వతి, కోమల,పిడి మూర్తి, తాతారావు, శ్రీనివాసరావు , గణేష్ ,పిడి మూర్తి తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## Celebration of National Voters Day

**25-01-2025**

The NSS units of the college and the staff of Mandal Revenue Office, Chodavaram, participated in a rally on January 25, 2025, to mark National Voters' Day. The theme for 2025 was "Making Elections Inclusive, Accessible, and Participative." Students carried placards and chanted slogans to raise awareness among local youth about the significance of voting as a fundamental democratic right. They also emphasized the importance of informed voting in shaping the nation's future. In addition to these activities, they also took the voting pledge.








## డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు

చోడవరం( ప్రభ న్యూస్):చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీటి యువతే రేపటి దేశానికి భవిష్యత్తు దిక్సూచి అని,18 సంవత్సరాల దాటిన ప్రతి యువకుడు యువతీ ఓటరుగా నమోదు కావాలని ఉద్బోధించారు. అలాగే నియోజకవర్గస్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయం వారు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కూడా అభినందనలు తెలిపారు.ఉమెన్ అండ్ పవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి ,ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, డాక్టర్ రత్న భారతి పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు

## Celebration of 76th Republic day 26-01-2025

The 76th Republic Day was celebrated on January 26, 2025, showcasing the true spirit of unity and patriotism. The event began with the Principal hoisting the national flag, followed by the singing of the national anthem. Principal and faculty members highlighted the spirit of democracy, as well as the rights and duties essential to nation-building.Afterwards, the Principal distributed prizes for various competitions, including Rangoli, essay writing, elocution, and a quiz, which were organized to encourage students.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ఒకటి, రెండు, మూడు వారి ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్స్ స్వాగతంతో కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అధ్యాపకులు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన కంటూ పరిపాలన కొరకు ఒక రాజ్యాంగ రూపకల్పన రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసుకొని జనవరి 26 1950 న అమల్లోకి రాజ్యాంగాన్ని తీసుకురావడం జరిగింది.ఈ రాజ్యాంగం ద్వారా భారత దేశ పౌరులకు విధులతోపాటు హక్కులు ఇవ్వబడ్డాయి.ఈ రాజ్యాంగంలో పొందుపరచబడిన విషయాలను ప్రతి విద్యార్థి తెలుసుకో వలసిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలలో కళాశాలలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల పొందిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఉమెన్ అండ్ పవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి ,ఎన్ ఎస్ ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, పిచ్చమ్మ, వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్, డాక్టర్ రాధాకృష్ణ, ఎస్ ఎం రఫీద్దీన్, డాక్టర్ మల్లి బాబు, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ జ్యోతి, జి వెంకటేష్, ఆఫీస్ సూపరెంట్ శ్రీనివాసరావు, రామలక్ష్మి పాల్గొన్నారు








## Job Mela

**29-01-2025**

The college organized a mega job drive under the Placement Coordinator, Sri V. Appala Naidu, and Skill Hub Supervisor, Srinivas Rao, in association with the Skill Hub Centre, Chodavaram, on January 29, 2025. It advertised the mega job drive in various newspapers. A total of 42 members attended the job drive, and 15 members were placed in various organizations like MedPlus and Tea Joy Pvt. Ltd. The college principal gave the selection letters to the candidates.

## విజయవంతమైన జాబ్ మేళా

చోడవరం, జనవరి 29, ఆంధ్ర పవర్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపీ ఎస్ ఎస్ డి సి స్థానిక స్కిల్ హబ్ అధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా మెగా జాబ్ బుధవారం కళాశాల లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి అప్పలనాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళా లో మెడ్ ప్లస్,టీ జాయ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీలు పాల్గొన్నాయి. ప్రతి విద్యార్థి ఏదో ఒక స్కిల్ కలిగి ఉంటారని,వారిలో దాగి ఉన్న నైపుణ్యం ఈ జాబ్ మేళా లో నిరూపించుకోవాల్సిందిగా కోరారు.కోఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ చిన్న ఉద్యోగము పెద్ద ఉద్యోగము అనే తేడా లేకుండా వచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరారు . ఈ జాబ్ మేళా లో నవత ట్రాన్స్పోర్ట్ హెచ్ఆర్ వేద వ్యాస్ మాట్లాడుతూ నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ వారు ప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాలు ఈ సంస్థలో కలిగిస్తుందని తెలియజేశారు.టీ జాయ్, మెడ్ ప్లస్ హెచ్ ఆర్ లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఉద్యోగ అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళా లో 42 విద్యార్థులు పాల్గొనగా 15 మందికి జాబ్ అవకాశాలు కలిగించినటు తెలియ చేసూ, జాబ్ పొందిన




విద్యార్థులకు అపాయింట్మెంట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. నవత ట్రాన్స్ నుండి 6 ఆరుగురు, టీ జాయ్ కంపెనీ నుండి 7 ఏడు మంది, మెడ్ ప్లస్ నుం 3 ముగ్గురు విద్యార్థులకు అవకాశం కలిగించారు.

## జాబ్‌మేళాలో 15 మందికి ఉపాధి



చోడవరం, జనవరి29(ఆంధ్రప్రభ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు 42 మంది హాజరు కాగా వారిలో 15 మందికి వివిధ కంపెనీల ప్రతినిధులు ఉపాధి అవకాశాలు కల్పించారు. కాలేజీ ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ అప్పలనాయుడు జాబ్ మేళాను ప్రారంభించగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాల్యాద్రి, పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# Selection for the National Integration Camp

**S. Venkata Lakshmi**, a second-year B.Sc. (Honours) Zoology student and NSS volunteer, has been selected for the National Integration Camp to be held at Chandigarh University, Gharuan, Mohali, SAS Nagar, Punjab, from February 5 to February 11, 2025. The camp is organized to promote national spirit, unity, the sacrifices of freedom fighters, and the importance of national integration. The principal, NSS Program Officers, and staff felicitated her on this achievement.




## జాతీయ సమైక్యతా శిబిరానికి విద్యార్థిని ఎంపిక

చోడవరం రూరల్ : జాతీయ సమైక్యతా శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని నవరాల వెంకటలక్ష్మి ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 4 నుండి వారం రోజుల పాటు ఛండీగడ్ యూనివర్శిటీలో జాతీయ సమైక్యతా శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన వలంటీర్లు ఈ శిబిరంలో పాల్గొని వారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు చేస్తారని పేర్కొన్నారు. తమ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సర విద్యార్థిని వెంకటలక్ష్మి ఆంధ్రా యూనివర్శిటీ ప్రతినిధిగా ఎంపికైందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వి.రత్నభారతి, బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి తెలిపారు. తమ కళాశాల నుంచి విద్యార్థినిని ఎంపిక చేసిన ఏయూ ఎన్ఎస్ఎస్ పీవో ప్రొఫెసర్ ఎస్.హరినాథ్, డీపీఓ భాగ్యలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.



జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

# Launch of Poster on a Drug- and Tobacco-Free Campus

The college organized the launch of a poster promoting a Drug- and Tobacco-Free Campus to raise awareness among students. The event emphasized the harmful effects of substance abuse and encouraged a healthy, smoke-free environment. Faculty, students, and NSS volunteers participated, reinforcing the commitment to a safe and disciplined campus.



# Campaigning for admissions and Open House

**29-01-2025**

The college organized an admission campaign at Government Junior College, Chodavaram to attract prospective students by highlighting its academic programs, infrastructure, and extracurricular opportunities. Faculty and student volunteers actively participated, guiding aspirants on course options, career prospects, and facilities. The campaign aimed to create awareness and encourage enrollments for the upcoming academic session.











# Awareness programme on Personality Development

**31-01-2025**

An awareness program on Personality Development was organized by the NSS units in association with "SETVIS." As per the instructions of the CEO of SWTIS, Mr. Babu, the Coordinator of SWTIS delivered an excellent message on the significance of personality development in today's competitive world. He suggested several activities and strategies to enhance personality effectively. The principal also shared his insights on the topic.

## విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంచుకోవాలి



(చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు-ఈరోజు, జనవరి 31) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, సెట్విస్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం , యూత్ క్లబ్స్ పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి తెలుసుకోవడం వల్ల వారి జీవితాన్ని సరైన మార్గంలో మలుచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. సెట్విస్ సీఈవో (ఎఫ్ఏసి )ఎం సత్య పద్మ ఆదేశాల మేరకు కోఆర్డినేటర్ ఎస్ ఏ బాబు విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ యూత్ క్లబ్ కార్యక్రమం పైన పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి తనకు తాను వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎవరూ ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ గురి కాకూడదని, పర్సనాలిటీ డెవలప్మెంట్ మీద అనేక రకమైన అంశాల పైన విద్యార్థులకు సవివరంగా వివరించారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము యూత్ క్లబ్స్ ప్రారంభిస్తుందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ ఐ వి వి సత్యవతి అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

## చోడవరం: వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవా పథకం, సెట్విస్ వారి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసము, యూత్ క్లబ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి తెలుసుకోవడం వల్ల వారి జీవితాన్ని సరైన మార్గంలో మలుచుకోవడానికి ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.